''తుమ్‌కో దేఖా లో యే ఖయాల్ ఆయా...
జిందగీ ధూప్ తుమ్ ఘనా [...]యా...''


అంటూ జగజీత్‌సింగ్ మెలోడీ [...]క్కడి నుండో అలలు అలలుగా తేలుకుంటూ వస్తోంది.

డిజిటల్ సిగ్నల్ ప్రోసెసింగ్‌లో [...]ర్ కాన్సెప్ట్‌ని విడమర్చి చెబుతున్న ప్రొఫెసర్‌ని శ్రద్ధంగా వి[...]ున్న నేను కొంచెం డిస్టర్బయి ఓ[...]కంట ప్రక్కకి చూసాను. ముందు [...]ంచీలో కూర్చొని ఎంతో ఏకాగ్రతతో [...]ంటున్నాడు 'ఋషి'!

# A అడల్ట్స్ ఓన్లీ కథ!

# ఋషి

## సన్యాసిరావు ఎల్యేటి



ఋషి నాకు తొలిచూపులోనే నచ్చాడు. [...]గే హైదరాబాద్ నుండి వచ్చాడు. మా లేబ్‌కి సిస్టర్ లేబ్ వాళ్ళ[...]

ముద్దొచ్చే మొహం, నుదుటి మీదకు ప[...] జుట్టు, ముక్కు మీద కొంచెం క్రిందికి జారి సెటిలయిపోయే కళ్ళద్దాలు, ఇదీ అతడి పోశ్చర్!

పెదాలమీద నిత్యం కదలాడే చిరునవ్వు అతడికి మరింత అందాన్నిచ్చేది. ఎప్పుడూ పుస్తకాలతోనే కనిపించేవాడు. ఏదో ధ్యానంలో ఉండే మునిలా, భావుకుడిలా, మంచు పూల వర్షంలో తడిసిన వెన్నెలలా స్వచ్ఛంగా నిర్మలంగా ఉండేవాడు.

డిఫెన్సు లేబ్స్‌లో ఈమధ్యనే సైంటిస్టు[...]జాయినయ్యాను నేను. జాబ్‌లో చేరగానే ట్రైనింగ్ [...]టూ నార్త్ ఇండియాలోని 'ఇక్కడి'కి పంపించారు. సి[...]కి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో ఉ[...]ది మా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్.

చుట్టూ కొండలు, ప్రక్కనే చిన్న సరస[...] అద్భుతంగా, ప్రొవొకేటింగ్‌గా ఉండే ఎట్మాస్ఫియర్!

మొత్తం ఎనభై రెండుమంది సైంటిస్టులున్న మా బేచ్‌లో పదిహేడుమంది అమ్మాయిలం. నోట్లో సిల్వర్ స్పూన్‌తో పుట్టి, ఏసీ రూముల్లోనే పెరిగి పెద్దైన ము[...]ు మోడల్స్‌లాంటి నార్త్ ఇండియా అమ్మాయి[...]్న ప్రక్కన పెడితే మిగతా వాళ్ళలో నేనే అంద[...]ను!

'సౌత్ ఇండియన్ ఐశ్వర్యారాయ్' అని [...] బేచ్ మొత్తం నన్ను ముద్దుగా పిలిచేవారు. అ[...] నాకెంతో గర్వంగా అనిపించేది.

అయితే నా అహం 'సంతృప్తి'ని కాంక్షి[...]ంది. అది ఋషితో స్నేహాన్ని కోరింది. అందుకే అతడ్ని కదిలిద్దామనుకు[...]్నాను.

ఆ తర్వాత రోజే దానికి శ్రీకారం చు[...]ను.

★ ★ ★

గ్లాసు డోర్ తోసుకుని కంప్యూటర్ లేబ్‌లోకి ప్రవేశించగానే చల్లటి ఏసీ నన్ను చుట్టేసింది.

శత్రుదేశ విమానాల్ని పసిగట్టడానికి నలువైపులా తిరిగే రాడార్‌లా తలను తిప్పుతూ లేబ్ అంతా వెదికాను. ఒక మూల కంప్యూటర్ ముందు కూర్చొని ప్రోగ్రామింగ్ చేసుకుంటున్నాడు ఋషి.

నెమ్మదిగా అతడ్ని చేరుకొని, కుర్చీ లాక్కొని ప్రక్కనే కూర్చున్నాను. నన్ను అంత దగ్గరగా ప్రక్కనే చూడగానే కొంచెం బెదిరాడు.

''హాయ్ ఋషీ! హౌ ఆర్యూ!'' విష్ చేసాను.

''ఫైన్, థాంక్యూ!'' అని ఆగి ''...నేను రాసిన ఈ కోడ్‌లో ఎక్కడో తప్పు దొర్లింది. కొంచెం కరెక్ట్ చేస్తారా'' అంటూ డైరెక్టుగా సబ్జెక్ట్‌లోకి దిగిపోయాడు.

నాకు ముచ్చటేసింది.

కంప్యూటర్ తెరమీద దృష్టిసారించాను.

నీలిరంగు స్క్రీన్ మీద రంగు రంగుల అక్షరాలు ఆకాశంలో చుక్కల్లా ఉన్నాయి. వాటితో కుస్తీ పడుతున్న ఋషి ఒక స్వాప్నికుడిలా అనిపించాడు. కీబోర్డు మీద చకచకా వేళ్ళు కదిలిస్తూ రెండు నిముషాల్లో అతడి ప్రోబ్లెం సాల్వ్ చేసాను.

థ్రిల్లయిపోయాడు!

''అరె! గంటసేపటి నుండీ నేను తన్నుకుంటున్నాను. మీరు చిటికెలో సాల్వ్ చేసారు. ఫెంటాస్టిక్!'' అంటూ చిన్నపిల్లాడిలా నా చేతుల్ని పట్టుకుని ఊపేసాడు. అతడి స్పర్శ నాకు హాయిగా అనిపించింది. అతడి శరీరం నుండి వస్తున్న పరిమళం మత్తుగా ఉంది.

నా కళ్ళు అరమోడ్పులయ్యాయి. బుగ్గల్లో కెంపులు పూసాయి. ఏదో వివశత్వం!

చప్పున నా చేతుల్ని వదిలేసి 'సారీ' అంటూ నొచ్చుకున్నాడు.

''సారీ ఎందుకు? వెల్కం!'' అని చివ్వున లేచి అక్కడి నుండి వచ్చేసాను.

సిగ్గుపడడంలో ఉండే మాధుర్యం నాకు అప్పుడే

తెలిసింది.

★ ★ ★

లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, ఇంటర్నె తోపాటు రోజూ నన్ను కలవడం కూడా ఋషి దినచర్యలో ఒక భాగమయిం

ఎన్నో కబుర్లు చెప్పేవాడు. మొదట్లో కొం ం చిరాకు వేసేది. కానీ లయబద్ధంగా, ఒక పాటలా సాగిపోయే అతః మాటలు నన్ను ఆకట్టుకోవడం ప్రారంభించాయి.

పుస్తకాల పురుగులా కనిపించే అతడిలో త మాటకారి ఉండడం నాకు ఆశ్చర్యంగా అనిపించేది.

రోజూ క్లాసులవగానే వచ్చి నాతో చేరేవాడ ఇద్దరం నడుచుకుంటూ హాస్టల్ వరకూ వచ్చేవాళ్ళం. దారి పొడుగునా ఎన్నో కులు చెప్పేవాడు. మనసారా, హాయిగా నవ్వేదాన్ని. నేను నవ్వుతుంటే ఎంత ఆరాధనగా చూసేవాడు.

ఇంచుమించు రోజులన్నీ ఇలాగే గడిచేవి.

కాలం దొర్లసాగింది. మా మధ్య సామీప్య పెరిగింది. అది ఆకర్షణ అనే 'థ్రెషోల్డ్' లెవెల్ని దాటి ఇంకొంచెం ముందు వెళ్ళడం ప్రారంభించింది.

ఒక వయసు దాటాక ప్రేమ అనే భావం త తొందరగా కలగదు. అయితే ఇతడు నా హృదయంలో ఎక్కడో కదలికను ప్తిస్తున్నాడు. కానీ నా దృష్టిలో నేను పరిణితి చెందిన అమ్మాయిని.

ఎందు కంటే నా విద్యార్థి దశలో ఎంతోమంది కుర్రాళ్ళు నాకు దాసోహమన్నారు. ఏనాడూ ఎవరికీ నేను కరగలేదు. అన్నీ లైట్‌గా తీసుకొని ఎప్పుడూ చదువులో ఫస్టుండే దాన్ని.



అందుకే ఇతడు కలిగిస్తున్న 'ప్రేమ' అనే భావానికి నేను లొంగకూడదనుకున్నాను.

అయితే నా అభిప్రాయం తప్పు అని, నేను కూడా ఒక సాధారణమైన అమ్మాయినే అని కొన్ని రోజుల తర్వాత నాకు తెలిసొచ్చింది.

★ ★ ★

''ఫ్రెండ్స్! ఎ స్మాల్ ఎనౌన్స్‌మెంట్!

మనందరం ఈ ట్రైనింగ్‌కి వచ్చి నెల రోజులు కావస్తుంది.

దేశంలో ఎక్కడెక్కడి నుండో వచ్చాం. అందరం ఇక్కడ కలిసాం. ఇది మన కెరీర్‌లో మరపురాని అనుభవం. అయితే ఈ జ్ఞాపకాల్ని మరింత పరిపూర్ణం చేయాలంటే మనందరం కలిసి సరదాగా బయట ఎక్కడైనా గడపాలని నేను అనుకుంటున్నాను. అందుకే ఈ వీకెండ్‌లో ఇక్కడ చుట్టుపక్కలున్న టూరిజం ప్లేసెస్ అన్నీ మనం చూడాలని నేను నిర్ణయించాను. మీ అభిప్రాయం చెప్పండి!'' అంటూ ఎగ్జైటింగ్‌గా చెప్పాడు మా బేచ్ లీడర్ మనూ గౌరవ్!

## యుక్తా తెలివి

ప్రముఖ తమిళ లిరిక్ రైటర్ వైరుముత్తు గురించి తెలియని వారెవరూ వుండరు. ఇటీవల ఈయన గారికి ఓ స్పెషల్ ఐటమ్ రాయాలనిపించి యుక్తాముఖిపై ఓ సాంగ్ రాశాడట. ఆ పాట చాలా నచ్చి డైరెక్టర్ ఎళిల్ తన పిక్చర్‌లో ఆ సాంగ్‌కి యుక్తాముఖిని డాన్స్ చెయ్యమన్నాడట. ఇంకేం యుక్తాముఖి రెచ్చిపోయి డాన్స్ చేసి 'శభాష్' అనిపించుకుని, తర్వాత ఎళిల్ పిక్చర్‌లో హీరోయిన్‌గా బుక్ అయిపోయింది. సో, అదీ తెలివంటే!

\- విశ్రుత

మేమందరం విజిల్సు, చప్పట్లతో మా అంగీకారన్ని తెలియజేసాం. మహాబలేశ్వరం, షిర్డీ, అజంతా, ఎల్లోరాలాంటి ప్లేసెస్ అన్నీ మా లిస్టులో ఉన్నాయి. నాకైతే చెప్పలేనంత ఆనందంగా అనిపించింది. ఎందుకంటే నా ఊహ తెలిసాక ఫ్రెండ్స్‌తో వెళుతున్న మొదటి టూర్ ఇది!

టాటా సుమోల్లో మేమందరం బయలుదేరాం. నేనూ, ఋషి ఒకే సుమోలో ప్రక్క ప్రక్కనే కూర్చున్నాం.

జర్నీ స్టార్ట్ కాగానే అందరూ అంత్యాక్షరి ఆడటం మొదలుపెట్టారు. ఋషీ, నేనూ ఒక టీమ్ మిగతా వాళ్ళంతా ఒక టీమ్. ఋషి మంచి సింగర్. ఎక్కడా ఆపకుండా వెంట వెంటనే పాడి అదరగొట్టేసాడు. చివరికి మేమే గెలిచాం.

నేను కేరింతలు కొడుతూ చప్పట్లు కొట్టాను.

మా అల్లరితో టైము ఎలా గడిచిందో తెలియనే లేదు.

ఇంతలో మహాబలేశ్వరం రానే వచ్చింది. అందరూ బిలబిలమంటూ క్రిందికి దిగి గుంపులు గుంపులుగా విడిపోయారు.

చివరికి నేనూ, ఋషి మిగిలాం.

మా ఇద్దరిదీ ఒక బేచ్!

నేను గాఢంగా ఊపిరిపీల్చి ఒక్కసారి చుట్టూ చూసాను.

ఎత్తయిన కొండలు, వాటిమధ్య లోయలు, మోహరించిన ఉన్న పర్వత శ్రేణి. దూరంగా కనిపిస్తున్న నీలి రంగు పర్వత శిఖరాలు ఆకాశంలో కలిసిపోయాయి. వాటితో తెల్లటి వెండిమబ్బులు దోబూచులాడుతున్నాయి.

ఋషితో కలిసి నడవసాగాను.

పత్తయిన కొండమీద, పచ్చటి దట్టమైన చెట్ల నడుమ అతడితో నడుస్తుంటే ఎంతో హాయిగా అనిపించింది. మనసు పురివిప్పిన మయూరమయింది.

మాలాగే ఎంతోమంది టూరిస్టులు. వయసులో ఉన్నవాళ్ళు, కపుల్స్, పిల్లలు, అంతా సందడిగా వుంది.

అందమైన లొకేషన్ కనబడినపుడల్లా ఋషి స్నాప్స్ తీయసాగాడు. నేను లోయ అంచున నిల 'హలో!' అని గట్టిగా అరిచి, దాని ప్రతిధ్వనిని వి చప్పట్లు కొడుతుంటే పడీపడీ నవ్వసాగాడు. దారిలో కనబడిన 'ట్రైయిన్డ్‌హార్స్' మీదెక్కి జానపద హీరోలా దాన్ని ఉరికించాడు. దాని యజమాని ఒకటే గోల, అది బెదిరిపోతుందేమో అని. నాకు మాత్రం విపరీతమైన నవ్వొచ్చింది.

తర్వాత ఇద్దరం కొండ దిగి క్రిందికొచ్చాం. ండ పాదాన్ని ఆనుకొని పెద్ద లేక్ ఉంది. బోటింగ్ చేద్దామన్నాడు.

''ఇంకేం! పద'' అన్నాను.

లాహిరి లాహిరిలో అని పాడుకుంటూ ఇద్ద పెడలింగ్ బోట్‌లో లేక్ అంతా కలియ తిరిగాం. బాగా అలిసిపోయి, 'ప మ్మయ్య! ఇకచాలు' అనుకున్నాక దగ్గర్లో ఉన్న ఒక రెస్టారెంటుకి తీసు ళ్ళాడు.

నేను సగం తాగిన కోక్‌బాటిల్‌ని లాక్కొని, క్క కూడా మిగల్చకుండా మొత్తం తాగేసాడు. నేను కోపంగా చూస్తే ముసి సిగా నవ్వసాగాడు.

రుచికరమైన నార్త్ ఇండియన్ ఫుడ్‌ని కడుపు డా తిని బయటికొచ్చాం. అప్పటికే మేం తిరిగి వెళ్ళాల్సిన టైము అయిం

అతడితోపాటు మా అందరి 'కామన్ మీటి ప్లేస్' కేసి నడవసాగాను. పచ్చటి చెట్లు. మధ్యలో సన్నటి తారు రోడ్డు. స్తుంటే సన్నగా తుంపర్లు మొదలయ్యాయి.

అతడికి దగ్గరగా జరిగాను.

నా నడుమ్మీద చేయి వేసి నన్ను మరింత ద గా లాక్కొన్నాడు.

నేను కళ్ళు విప్పార్చి అతడి మొహంలోకి చూ , నా మొహాన్ని దగ్గరగా తీసుకొని నా పెదవుల మీద గట్టిగా చుంబించాడ

నేను కాదనలేదు.

జీవితంలోని తొలిముద్దు!

తియ్యగా, అద్భుతంగా, మనోహరంగా ఉం

★ ★ ★

## మిస్సయిన కిస్సింగ్ రికార్డు

కెనడాలో టొరొంటోలో ఒక రాత్రి 3,069 మంది ఆడవాళ్లని ముద్దాడిన బిల్‌మోర్ అనే అతను తన ఘనకార్యానికి ఆనందపడలేదు. పాపం, 5000 వేల మంది ఆడ వాళ్లని ఒకే రాత్రి ముద్దాడి ప్రపంచ రికార్డు స్థాపిద్దామనుకున్నాడట!

ఓ ఆదివారం రాత్రి అతన్ని ముద్దాడాలని వచ్చిన ముద్దుగుమ్మలు బారులు తీరారట! ఎనిమిది గంటలపాటు సాగిన 'ముద్దులాట'తో బిల్‌మోర్ పెదవులు మొద్దుబారిపోవడంతో ఆ రాత్రి మూడున్నర గంటలకి తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

ధర్మ కార్యాలకీ, ఎటువంటి సాహసకృత్యానికైనా సిద్ధమవుతాడు 39 ఏళ్ల బిల్‌మోర్. అతని మంచి మనస్సుకి చలించిపోయిన 29 ఏళ్ల కేథీ డంకన్ అనే యువతి ఆ రాత్రి 2100 ముద్దులు తానొక్కతే ఇచ్చిందట! ఇదంతా ఎందుకో తెలుసా? ప్రమాదవశాత్తూ పక్షవాతగ్రస్తుడైన ఓ స్టోర్సు క్లర్కుకి సహాయానికి చందాలు వసూలు చేద్దామని!

**-తటవర్తి రామచంద్రరావు**

టూర్ నుండి తిరిగి ఇన్‌స్టిట్యూట్‌కి రాగానే ఇంటర్నెట్ సెంటర్‌కి వెళ్ళి మెయిల్‌బాక్స్ ఓపెన్ చేసాను.

ఆశ్చర్యంగా, ఋషి నాకో మెయిల్ పంపించాడు. దాన్ని చదవసాగాను.

''బుజ్జీ-

రోజూ కలిసి తిరుగుతున్నా ఈ 'మెయిల్' ఏంట్రా అనుకుంటున్నావు కదూ! అది అంతేరా! కొన్ని విషయాలు ఎదుటపడి చెప్పలేము. ధైర్యం లేక కాదుగానీ, అది అంతే! అందుకే చెబుతున్నా! ఐ లవ్ యూ! నీవు నాతో చేసే స్నేహాన్ని అలుసుగా తీసుకొని ఐ లవ్యూ చెప్పేటంత చీప్ మెంటాలిటీ కాదు నాది. కానీ నాకు నువ్వు కావాలి. నువ్వొప్పుకుంటే నీతో జీవితం పంచుకుంటాను. నీ అంగీకారం కోసం ఎదురు చూస్తూ-

ప్రేమతో

ఋషి''

షాకింగ్‌గా అనిపించింది నాకు. తేరుకుంటూ సావధానంగా ఆలోచించాను.

అతడితో స్నేహాన్ని కోరిన నా మనసు, అతడ్ని జీవితంలోకి ఆహ్వానించడానికి ఒప్పుకోవడం లేదు. నన్ను కనిపెంచిన తల్లిదండ్రులు, ఈ వ్యవస్థలోని అడ్డుగోడలు నా కళ్ళముందు మెదిలాయి.

మనస్సుని నొక్కిపెట్టి అతడికి సమాధానం ఇచ్చాను.

''సారీ ఋషీ! ఎక్స్‌ట్రీమ్లీ సారీ!'' అని.

ఆరోజు రాత్రి నాకు నిద్రపట్టలేదు.

రాత్రంతా భోరున ఒకటే వర్షం.

బహుశా ఆకాశం ఎందుకో ఏడుస్తున్నట్లుంది, నా మనసులాగ.

☆

